Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 258
పేజీలు : 3
గురువారం 16.04.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN



**విలేకరులు కావలెను**

అతి తక్కువ సమయంలోనే అందరి ఆదరణ పొంది, వీక్షకులకు చేరువైన టీమీడియా నెట్‌వర్క్ నుండి మెయిన్ ఎడిషన్, మార్నింగ్ ఎడిషన్, సాయంత్రం ఎడిషన్‌లుగా విజయవంతంగా నడుస్తోంది. జర్నలిస్టుగా రాణించేందుకు పని చేయాలన్న ఆసక్తి గల సీనియర్ జర్నలిస్టులు, యువకులకు ఆహ్వానం పలుకుతున్నాము.

ఖాళీలు: ఖమ్మం నగరం, వైరా, బోనకల్, సత్తుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, కరీంనగర్, మహబూబాబాద్, మెదక్ స్టాఫర్, పాల్వంచ, మణుగూరు, పాలేరు, ఇల్లందు.

tmedia.net.in
Tmedia App & Youtube, Facebook, Instagram, Twitter

8919710365


# యుద్ధానికి త్వరలోనే ముగింపు

**-ఆశాభావం వ్యక్తం చేసిన యూఎస్ ప్రెసిడెంట్**

**టీ మీడియా, ఏప్రిల్ 15 ,ఢిల్లీ బ్యూరో :** ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం త్వరలోనే ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తే యుద్ధం దాదాపు ముగిసినట్టే కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇంకా పూర్తి స్థాయి పరిష్కారం కోసం చర్చలు కొనసాగాల్సి ఉందని స్పష్టం చేశారు. ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, ఇరాన్ రాజధాని టెహ్రాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. వాళ్లు ఒప్పందం చేసుకోవాలని చాలా ఆసక్తిగా ఉన్నారని ఆయన అన్నారు.ఇక అమెరికా చేపట్టిన సైనిక చర్యలపై మాట్లాడుతూ, తమ దాడులు ఇరాన్‌పై తీవ్ర ప్రభావం చూపాయని తెలిపారు. ముఖ్యంగా ఇజ్రాయెల్?తో కలిసి చేసిన ఆపరేషన్ల వల్ల ఇరాన్‌లో మౌలిక వసతులకు భారీ నష్టం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితులు చూస్తే పునర్నిర్మాణానికి దాదాపు 20 ఏళ్లు పట్టవచ్చని ఆయన అంచనా వేశారు. ట్రంప్ వ్యాఖ్యల ప్రకారం, అమెరికా జోక్యం లేకపోతే ఇరాన్ ఇప్పటికే అణ్వాయుధాలను సిద్ధం చేసుకునేదని ఆరోపించారు.

### పరిస్థితి పూర్తిగా మారిపోయేది

"మేము ఆపకపోతే ఇప్పుడు వాళ్ల దగ్గర అణ్వాయుధం ఉండేది. అప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయేది" అని ఆయన తెలిపారు. ఇదే సందర్భంలో జర్నలిస్టును ఉద్దేశించి మాట్లాడుతూ, "వాళ్ల వద్ద అణ్వాయుధం ఉంటే మీరు వాళ్లను సర్ అని పిలవాల్సి వచ్చేది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. ఇక యుద్ధ పరిస్థితుల మధ్య దౌత్య చర్చలు కూడా



కొనసాగుతున్నాయి. మొదటి విడత చర్చలు స్పష్టమైన ఫలితాలు ఇవ్వకపోయినా, రెండో విడత చర్చలపై ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ చర్చలకు వేదికగా ఇస్లామాబాద్ పేరు ముందుకు వస్తోంది. అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలో బృందం పాల్గొనే అవకాశముందని సమాచారం.అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ కూడా ఈ చర్చల్లో భాగం కావచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఇరాన్ ప్రతినిధులతో పలు గంటలపాటు చర్చలు జరిగినట్లు సమాచారం. ఈ చర్చల ద్వారా తుది ఒప్పందానికి దారి తీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఇప్పటికీ రెండో విడత చర్చలపై తుది నిర్ణయం తీసుకోలేదని అమెరికా అధికార వర్గాలు చెబుతున్నాయి. "భవిష్యత్ చర్చలపై చర్చలు కొనసాగుతున్నాయి. కానీ ఇంకా తేదీలు ఖరారు కాలేదు" అని ఒక అధికారి వెల్లడించారు.

### ఇంకా పూర్తిగా వెనక్కి తగ్గలేదు: ట్రంప్

ఇక మరోవైపు యుద్ధం పూర్తిగా ముగిసే దశలో ఉందన్న ట్రంప్ వ్యాఖ్యలతో పాటు, అమెరికా ఇంకా తన సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయలేదని కూడా స్పష్టం చేశారు. "మేము ఇంకా పూర్తిగా వెనక్కి తగ్గలేదు. పరిస్థితులను బట్టి ముందడుగు వేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధిలో అమెరికా నౌకాదళం అమలు చేస్తున్న నౌకా నిర్బంధం కూడా ఉద్రిక్తతలకు కారణమవుతోంది. ఈ చర్యల వల్ల ఇరాన్‌కు చెందిన నౌకల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఇప్పటికే పలువురు నౌకలు తిరిగి వెనుదిరిగినట్లు సమాచారం.ఫిబ్రవరి చివర్లో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై సైనిక చర్యలు ప్రారంభించాయి. ఇరాన్ అణు కార్యక్రమాలపై అనుమానాల నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా పేర్కొంది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన కీలక మౌలిక వసతులు ధ్వంసమయ్యాయి. అయితే ఇరాన్ కూడా తీవ్ర ప్రతీకారం తీర్చుకుంటూ అమెరికా ప్రయోజనాలపై దాడులు చేసింది. దీంతో పశ్చిమ ఆసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిణామాలను ట్రంప్ స్వయంగా అనూహ్యమైన ప్రతిస్పందనగా పేర్కొన్నారు.ఇప్పటికైతే యుద్ధ విరమణ కొనసాగుతున్నప్పటికీ, ఏప్రిల్ 22 తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందన్నది అనిశ్చితంగా మారింది. రెండు దేశాలు తదుపరి చర్యలపై స్పష్టత ఇవ్వకపోవడంతో అంతర్జాతీయంగా ఆందోళనలు కొనసాగు తున్నాయి. మొత్తంగా చూస్తే, యుద్ధం ముగిసే దశలో ఉందన్న సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ, పూర్తి స్థాయి శాంతి ఒప్పందం ఇంకా దూరంలోనే ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. తదుపరి చర్చలు, రాజకీయ నిర్ణయాలపై ఈ పరిస్థితి ఆధారపడి ఉందని అంటున్నారు.

## నిప్పుల వర్షం కురిపిస్తున్న భానుడు

**- 43 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రత**



**టీ మీడియా, ఏప్రిల్ 15, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకు పైగా నమోదవుతన్నాయి. రానున్న మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఒకవైపు ఎండల తీవ్రత మరో వైపు ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఉదయం 10 గంటలు దాటిందంటే ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు బయపడతున్నారు. నిన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 43.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల సూచనలు : రానున్న మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇవాళ, రేపు, ఎల్లుండి పలు జిల్లాల్లో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మధ్యాహ్నం సమయంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా చల్లని నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు లాంటివి మధ్యమధ్యలో తీసుకోవాలన్నారు. ఎండ నేరుగా తగలకుండా టోపీ లేదా గొడుగు ఉపయోగించడం మంచిదని సూచించారు.

### పలు జిల్లాలకు ఆరెంజ్? హెచ్చరికలు జారీ

పు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎల్లుండి ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

### ఆ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం

ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రేపు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## మౌలిక వసతుల విస్తరణతో...
# పేదల అభివృద్ధి...

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి**



**టి మీడియా, ఏప్రిల్ 15,సత్తుపల్లి:**విద్యుత్ మౌలిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి సాధ్యం అవుతుందని డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,

మిగతా 2లో..

## నేషనల్ పాలిటిక్స్‌లో 'రేవంత్ మార్క్

- వ్యూహకర్తగా మారిన తెలంగాణ సీఎం!

3లో..

## త్వరలో పూర్తిస్థాయిలో పీసీసీ కమిటీ కూర్పు

- రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్ భేటీలో చర్చ

3లో..

## కొత్తగా 13 లోక్‌సభ నియోజకవర్గాలు

- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగే అవకాశం

2లో..

## లోక్‌సభ ముందుకు
# డీలిమిటేషన్ బిల్లు

- చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు
- 131వ రాజ్యాంగ సవరణ-2026 తీసుకొస్తున్న కేంద్రం

3లో..

## మారనున్న లోక్‌సభ నియోజకవర్గాల ముఖచిత్రం

- రాష్ట్రంలో కొత్తగా 9 లేదా 10 లోక్‌సభ స్థానాలు

3లో..




# ఇంట్లో పేలిన డిటోనేటర్లు

- అక్కడికక్కడే ఐదుగురు మృతి



**టీ మీడియా, ఏప్రిల్ 15, కదిరి :** ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాదం సంభవించింది. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో పేలుడు భయంకరమైన విధ్వంసాన్ని సృష్టించింది. భూమి కంపించినట్లు, ఆకాశం విరిగిపడినట్లు భారీ శబ్దంతో ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు పేలాయి. దీంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా అరుపులు, కేకలతో భీతావహ దృశ్యాలతో దద్దరిల్లింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు ప్రాణాలు విడిచారు. 20 మంది తీవ్రంగా గాయాలపాలయ్యారు.

### పేలుడు ధాటికి తీవ్ర శబ్దం, భీతావహ పరిస్థితి

డిటోనేటర్లు పేలుడు తీవ్రతకు ఇంటి గోడలు పగిలిపోయాయి. చుట్టుపక్కల నివాసాలు సైతం దెబ్బతిన్నాయి. ఆ ఇంట్లో ఉన్న వారు ఏం జరిగింతో తెలుసుకునేలోపే ప్రాణాలు విడిచారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుడుతో అక్కడి వాతావరణం పూర్తిగా మారిపోయింది. పేలుడు ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైన దృశ్యాలు పైన చూడవచ్చు. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. వెంకన్న, సంపత్? అనే కూలీలు గుట్టలను డిటోనేటర్లు పేల్చి రాళ్ల వ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో వారి ఇంట్లో నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు పేలి గ్యాస్ సిలిండర్లకు మంటలు వ్యాపించి ఈ విషాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసుల బృందం దర్యాప్తు చేపట్టింది.మృతులను గుర్తించిన అధికారులు : ఈ ప్రమాదంలో గాయపడిన 20 మందిని స్థానికులను హుటాహుటిన సమీపంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో 11 మంది పరిస్థితి విషమం ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మృతుల్లో కుమ్మరవాండ్లపల్లికు చెందిన ముగ్గురిని మహబూన్నీసా, పి.విశ్వనాథ్‌రెడ్డి, మధుసూదన్‌గా గుర్తించారు. ఒకరు కదిరి పట్టణానికి చెందిన అస్లాం బాషా అని పోలీసులు తెలిపారు.

### తెలంగాణ నుంచి వలస వెళ్లిన కుటుంబం

డిటోనేటర్లు, అమ్మోనియం సల్ఫేట్ వల్లే పేలుడు జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం నుంచి 12 ఏళ్ల క్రితం వెంకన్న, సంపత్ కుటుంబం ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లాకు వలస వెళ్లింది. కొండల్లో డిటోనేటర్లు పేల్చి ఆ రాళ్లను విక్రయిస్తూ జీవనం కొనసాగించేవారు. ఈ క్రమంలో ఇంట్లో డిటోనేటర్లు, అమ్మోనియం సల్ఫేట్, డీజిల్ వంటి పేలుడు స్వభావం కలిగిన వాటిని నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. పేలుడు సంభవించినప్పుడు ప్రమాదాన్ని పసిగట్టిన వెంకన్న, సంపత్?లు వెంటనే పిల్లలను తీసుకుని బయటకు పరిగెత్తారు.

### సాయం చేసేందుకు వెళ్లి మృత్యువాత

మంటలు ఆర్పేందుకు నీళ్ల బకెట్లతో ఇంటి వద్దకు వెంకన్నతో పాటు స్థానికులు కూడా వెళ్లారు. ఆ సమయంలో డిటోనేటర్లు పేలడంతో సాయం చేసేందుకు వెళ్లిన ఐదుగురు మృత్యువాత పడ్డారు. గాయపడిన వారిలో 10 మందిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలో నమూనాలను ఫోరెన్సిక్ నిపుణులు సేకరిస్తున్నారు. పేలుడుకు గ్యాస్ సిలిండర్లు కారణం కాదని నిర్ధారించారు. పేలుడు జరిగిన తర్వాత సిలిండర్లను విపత్తు నిర్వహణ సిబ్బంది దూరంగా తరలించారు. ఘటనాస్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ పరిశీలించారు.

### స్పందించిన మంత్రులు

శ్రీ సత్యసాయి జిల్లాలో గ్యాస్ పేలుడు ఘటనపై ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఈ ఘటనపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే హోం శాఖ మంత్రి అనిత స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. డిటోనేటర్లు పేలి గ్యాస్ సిలిండర్?కు మంటలు అంటుకుని నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రమాదంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన మంత్రి మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.



## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం

**టీ మీడియా, ఏప్రిల్ 16, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ కళాశాలల్లో చదివించండి లేదా వనపర్తిలో ఉన్న కాలేజీల్లో చదివించండి హైద్రాబాద్ కార్పొరేట్ కాలేజీల్లో మాత్రం వద్దని, అలా చదివిస్తే ఒత్తిడితో విద్యార్థుల స్వంత విజ్ఞానానికి దూరమవుతున్నారు డబ్బులు వృధా అవుతున్నాయి.విద్యార్థినీ , విద్యార్థుల తల్లిదండ్రులకు అఖిలపక్ష ఐక్యవేదిక విజ్ఞప్తి చేశారు.బుధవారం ప్రభుత్వ కళాశాలలో అత్యధిక మార్పులు తెచ్చుకున్న విద్యార్థినిలకు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్ సన్మానం చేస్తూ వారికి స్వీటు తినిపించడం జరిగింది. మొదట ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర దగ్గరికి వెళితే అక్కడ ఉన్న ప్రిన్సిపల్ రెండు రోజులుగా విద్యార్థులను పిలిపిస్తానని చెప్పి పిలిపించలేకపోయారు. ఇక్కడి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉర్దూ మీడియం దగ్గరకు వెళ్లి అక్కడ విద్యార్థినిలను ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రభుత్వ కళాశాలలో ఉన్న విద్యార్థినిలు ఎంపీపీ సెకండియర్ 930/1000, ఎంపీసీ ఫస్టియర్ 459/470 సీసీ సెకండ్ ఇయర్ 849/1000 మార్కులు దాదాపు 85% నుండి 95% పైగా తెచ్చుకున్న విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కళాశాలలో చదివి ఆదర్శవంతంగా ఉండాలని విద్యార్థినీ విద్యార్థులకు సతీష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గ్యాస్ కొరత.. రోడ్డెక్కిన వినియోగదారులు

**టీ మీడియా, ఏప్రిల్ 1, వనపర్తి బ్యూరో రంగారెడ్డి :**జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంకొందుర్గు మండల కేంద్రంలో గ్యాస్ కొరతపై వినియోగదారులు మండుటెండలో భగ్గుమన్నారు. గత కొన్ని రోజులుగా ఇరాక్ అమెరికా ఇజ్రాయిల్ దేశాల మధ్య ముదిరిన యుద్ధం కారణంగా చమురు, గ్యాస్ సరఫరాలలో తలెత్తిన కొరత కారణంగా గ్యాస్ సరఫరా సజావుగా జరగడంలేదని వినియోగదారులు మండిపడుతున్నారు. బుధవారం షాద్ నగర్ - పరిగి రోడ్డులో గ్యాస్ వినియోగదారులు తమకు గ్యాస్ కావాలని ఆందోళన నిర్వహించారు.రోడ్డుపై గ్యాస్ కోసం మండుటెండలో బైఠాయించారు. రోజుల తరబడి గ్యాస్ ఏజెన్సీ చుట్టూ తిరిగినా గ్యాస్ సిలిండర్లు లభించడం లేదని వినియోగదారులు ఆగ్రహానికి గురయ్యారు. కొందుర్గు మండల కేంద్రంలోని భవాని గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం గత 15 రోజులుగా వినియోగదారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేయడం లేదని బుధవారం షాద్ నగర్-పరిగి రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పరిగి, షాద్నశ్రీ నగర్ వైపు వెళ్లే వాహనాలు కొద్దిసేపు నిలిచిపోయాయి. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పనులు వదులుకొని వంట గ్యాస్ కోసం ఏజెన్సీ చుట్టూ ప్రతినిత్యం గంటల తరబడి నిరీక్షిస్తున్నా గ్యాస్ లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు గ్యాస్ సరఫరా పై పర్యవేక్షణ చేయాలని కోరుతున్నారు.



## అక్రిడిటేషన్ కమిటీలో అనర్హుల తొలగించాలి

- టి.డబ్ల్యూ.జే.ఎఫ్ కలెక్టర్‌కు వినతి

**టీ మీడియా, ఏప్రిల్ 16, వనపర్తి బ్యూరో :**వనపర్తి జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో అనర్హులను చేర్చిన అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ బుదవారం టి.డబ్ల్యూ.జే.ఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ తరఫున బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా కొంతమంది అనర్హులను కమిటీలో చేర్చినట్లు వారు పేర్కొన్నారు. ఒక వైపు న్యాయవాద వృత్తి లోకొనసాగుతూ మరో వైపు జర్నలిస్టులుగా వ్యవహరిస్తున్న వ్యక్తులకు కమిటీలో స్థానం కల్పించడం తగదని వారు కలెక్టరై దృష్టికి తెచ్చారు . అలాగే ప్రభుత్వ దూరదర్శిని సంస్థలో వేతనం పొందుతూ పనిచేస్తున్న వ్యక్తులను కూడా సభ్యులుగా చేర్చడం న్యాయసమ్మతం కాదని వారు అభిప్రాయ పడ్డారు.ఇంకా కొంతమంది జర్నలిస్టు సంఘ నాయకులు తమ అనుచరులకు ప్రాధాన్యత కల్పించేందుకు రాజకీయ ఒత్తిడులు తెస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, జర్నలిజం గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు.గతంలో జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో జరిగిన అవకతవకలను కూడా గుర్తుచేస్తూ, అర్హులైన వారికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నిరంజన్ పాషా ఎర్రమన్న బాలరాజ్ సిటిజన్ రవి, పట్టణ అధ్యక్షులు కడమంచి శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు బంకల రవి, బాలరాజ్, విష్ణు సాగర్, బాలరాజు, సాయిరాం,జిల్లా బృందం పాల్గొని వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

## త్రాగునీటి సమస్యకు పరిష్కారం చేసిన విజెఆర్



**టీ మీడియా, ఏప్రిల్ 15, ఆత్మకూర్ :**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని 3 వార్డ్ 6 వార్డ్ లలో ఒక్కొక్క బోర్ కు 50 వేల రూపాయల ఖర్చు చేసిన అపర భగీరథుడు వరకటం జగన్నాథ్ రెడ్డి.ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఆరవ వార్డులో వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ల భరత్ మరియు నరేందర్ ల తో కలిసి నూతనంగా రెండు బోర్లు వేయడానికి భూమీ పూజ చేశారు.మొత్తం బోరు పైపులైను తో కలిపి లక్ష రూపాయలు ఖర్చు తో నీటి సమస్య తీర్చిన విజెఆర్. సందర్భంగా కౌన్సిలర్లు లు ఈ సందర్భంగా వాడు నాయకులు అభిమానులు వర్కటం జగన్నాథ్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

## మౌళిక వసతుల విస్తరణతో... పేదల అభివృద్ధి...



ఎన్పిడిసియల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎక్కడ కోతలు జరగకుండా అవసరమైన చోట అదనపు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని తెలిపారు.నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో ఇంటి పట్టాలు పంపిణీ చేయడం గత కాంగ్రెస్ హయాంలో అనేకసార్లు చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విస్మరించిందని, భవిష్యత్తులో రేజర్ల గ్రామంలో అర్హులైన నిరుపేదలకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు అందిస్తామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతి రూపాయి పేద ప్రజల కోసం ఖర్చు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

మహిళలు డ్వాక్రా సంఘాలలో చేరి వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమం, అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లాగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు.మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు 4 కొత్త సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. నిన్ననే సత్తుపల్లిలో యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు.పేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక కార్యక్రమా లను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.ధనికులు సమాజంలో ఎలా జీవిస్తారో అదే స్థాయిలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు.రేజర్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో లేఔట్ ఏర్పాటు చేసి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదన మేరకు ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూలి ఈ రోజు డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితా విడుదల అవుతుందని పేర్కొన్నారు. సుమారు 400 మందికి గృహ స్థలాలను కేటాయించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిపై దాడి




**టీ మీడియా, ఏప్రిల్ 15, షాద్‌నగర్:** ఓ దళిత మహిళను అర్ధరాత్రి పశువుల కొట్టంలో బంధించి విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా దాడి చేసి గాయాల పాలు చేసిన ఘటన సంచలనం సృష్టిస్తుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలం పరిధిలోని ఎదిర గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎదిరా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభమ్మను అదే గ్రామానికి చెందిన మైలారం బందయ్య, వడ్డే అశోక్, గోడుగోని పల్లి మొగులయ్య విచక్షణ రహితంగా దాడి చేసినట్లు బాధితులు తెలిపారు.ఎదిర గ్రామానికి చెందిన మైలారం అంజయ్యకు శోభమ్మకు మధ్య సంబంధం ఉందని అనుమానిస్తూ అంజయ్య కుమారుడు మైలారం బందయ్య మరో ఇద్దరితో కలిసి పథకం ప్రకారం శోభమ్మపై నిన్న అర్ధ రాత్రి దాటిన తర్వాత దాడికి తెగబడ్డారు. పశువుల కొట్టం వద్ద శోభమ్మను రావాలని పిలిచిన మైలారం అంజయ్య అక్కడ లేకపోగా అతని కుమారుడు మైలారం బందయ్య, వడ్డే అశోక్, మొగులయ్య ముగ్గురు సంఘటన స్థలంలో ఉన్నారు.అర్ధరాత్రి వేళ ఆమెను బలవంతంగా కాళ్లు చేతులు కట్టేసి నేలపై పొర్లించి మరి కొట్టారు. అర్ధరాత్రి సమయంలో మహిళను వ్యవసాయ పొలం వద్దకు పిలిచి చేతులు కాళ్లు కట్టేసి విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాల పాలైంది. దెబ్బలకు తాళలేక స్పృహ కోల్పోవడంతో ఆమె చనిపోయిందని భావించి గ్రామంలో వాటర్ ట్యాంకు సమీపంలో ఆమెను పడేశారు. మళ్లీ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి అక్కడ శవం ఉంది తీసుకుపోవాలని సూచించినట్లు బాధితులు తెలిపారు. దాడికి గురి కావడంతో ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు.

### కేసు నమోదు చేశా.. ఎస్సై విజయ్

బాధితుల ఫిర్యాదుతో ఈ సంఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందని చౌదరిగుడా సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మైలారం బందయ్య పై మాత్రమే కేసు నమోదు చేశామని విచారణ జరిపి ఈ కేసు కు సంబంధం ఉన్న వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మైలారం అంజయ్య పొలం వద్దకు పిలవడంతో శోభమ్మ వెళ్లిందని అక్కడ వెళ్లాక ఆయన కుమారుడు మైలారం బందయ్య బలవంతంగా ఆమెపై కాళ్లు చేతులు కట్టి దాడికి పాల్పడినట్లు ఎస్సై విజయ్ తెలిపారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కొత్తగా 13 లోక్‌సభ నియోజకవర్గాలు

- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగే అవకాశం



**టి మీడియా,ఏప్రిల్ 15, అమరావతి :** నియోజకవర్గాల పునర్విభజన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల సీట్ల పునర్విభజన జరగనుంది. లోక్‌సభలో ప్రస్తుతం 543 స్థానాలు ఉండగా ఆ సంఖ్యను గరిష్టంగా 850కి పెంచే అవకాశం ఉంది. ఇందులో రాష్ట్రాలకు 815 స్థానాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మరో 35 సీట్లు కేటాయించనున్నారు. రాష్ట్రంలోనూ లోక్‌సభ నియోజకవర్గాల ముఖచిత్రం మారనుంది. పునర్విభజన బిల్లు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 25 లోక్‌సభ స్థానాలు ఉండగా మరో 13 వరకు పెరిగే అవకాశం ఉంది. మహిళలకు 33% రిజర్వేషన్ల నేపథ్యంలో చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కూడా ఇదే స్థాయిలో పెరగనుంది. కేంద్రం 2011 జనాభా లెక్కల ప్రాతిపదికగా లోక్‌సభ నియోజకవర్గాల పెంపును ప్రతిపాదిస్తోంది. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పరిశీలిస్తే విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణా, చిత్తూరు, అనంతపురం, తదితర జిల్లాల్లో లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశం ఉంది. తెనాలి లాంటి రద్దయిన లోక్‌సభ స్థానాలు కూడా మళ్లీ ఏర్పాటవుతాయి.

### 2011 జనాభా లెక్కల ప్రకారం అవకాశాలు ఇలా

2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4.95 కోట్లు ఉండగా, ఇందులో మహిళల సంఖ్య 2.47 కోట్లు. అయితే ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్‌సభకు ప్రస్తుతం ముగ్గురు మహిళలు దగ్గుబాటి పురందేశ్వరి, బైరెడ్డి శబరి, గుమ్మళ్ల తనూజ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 33% రిజర్వేషన్ల అమలు ద్వారా 12 నుంచి 13 మంది మహిళలకు లోక్‌సభలో అడుగుపెట్టే అవకాశం దక్కనుంది.ఎస్సీ లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశం: రాష్ట్రంలో ఎస్సీ జనాభా 84.69 లక్షలు. ప్రస్తుతం 4 లోక్‌సభ నియోజకవర్గాల్ని వీరికి కేటాయించారు. ఉమ్మడి జిల్లాల లెక్కన చూస్తే గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో 9.57 లక్షల మంది చొప్పున ఎస్సీలు ఉన్నారు. తర్వాత స్థానంలో కృష్ణా జిల్లాలో 8.71 లక్షలు, పశ్చిమగోదావరి జిల్లాలో 8.23 లక్షల మంది ఉన్నారు. ఈ జిల్లాల పరిధిలో ఎస్సీ లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశాలున్నాయి.మహిళలకు ప్రాతినిధ్యం: ఎస్సీ మహిళలు అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో 4.82 లక్షలు, గుంటూరు 4.81 లక్షలు, కృష్ణా జిల్లాలో 4.35 లక్షలు, పశ్చిమగోదావరి జిల్లాలో 4.13 లక్షల మంది ఉన్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా ఈ జిల్లాల నుంచి ఎస్సీ మహిళలకు ప్రాతినిధ్యం దక్కవచ్చు. రాష్ట్రంలో మొత్తం ఎస్టీ జనాభా 27.40 లక్షలు. ప్రస్తుతం అరకు నియోజకవర్గం ఎస్టీలకు కేటాయించారు. ఎస్టీలు అత్యధికంగా విశాఖపట్నం జిల్లాలో 6.18 లక్షలు మంది ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 2.97 లక్షలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 2.85 లక్షలు, గుంటూరు జిల్లాలో 2.47 లక్షలు, విజయనగరం జిల్లాలో 2.35 లక్షల మంది ఎస్టీలున్నారు. ఎస్టీ మహిళల జనాభా అత్యధికంగా విశాఖపట్నం జిల్లాలో 3.16 లక్షలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 1.40 లక్షలు ఉంది.

## కళలు మానసిక ఆనందాన్నిస్తాయి



**టీ మీడియా, ఏప్రిల్ 16, వనపర్తి బ్యూరో :** కళలు మానసిక ఆనందాన్నిస్తాయని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ప్రపంచ కళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక బాలభవన్ లో బాలభవన్ కళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ కళ కళ కోసం కాదు ప్రజల కోసం అన్న విధంగా వివిధ రంగాలలో కళా సేవనందిస్తున్నవారు వనపర్తి జిల్లాలో ఎంతో మంది ఉన్నారని వారి స్ఫూర్తితో రానున్న తరం మన ప్రాచీన సంప్రదాయ కళలను బ్రతికిశీచుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలభవన్ సిబ్బంది లావణ్య,ప్రసన్న, నిరీష, సాజిద బేగంలను శాలువ జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.వారి కళాసేవను ఆయన కొనియాడారు.ఈనాటి కార్యక్రమంలో కళా వేదిక ప్రతినిధులు బైరోజు చంద్ర శేఖర్,దేశి రాములు యాదవ్,బండారు శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్ చారి, మద్దిలేటి, రమేష్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ప్రీమియర్ లీగ్ 8 ప్రారంభం



**టీ మీడియా, ఏప్రిల్ 15, పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నప్రీమియర్ లీగ్ సీజన్ 8 ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అశోక్ టెంకాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపీటీసీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ యువతకు ప్రోత్సాహం అందిస్తున్న గ్రామ ప్రజలు ఈ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు

## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఏఈ



**టీ మీడియా, ఏప్రిల్ 15, కరీంనగర్ :** జిల్లాలోని హుజురాబాద్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ నుసం సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. పట్టణంలో నిర్మించిన స్ట్రోమ్ డ్రైనేజీకి సంబంధించిన ఫైనల్ బిల్లు కోసం మెజర్‌మెంట్ బుక్‌లో నమోదు చేయాలని అధికారులను సంప్రదించాడు. అయితే ఏఈ సుధాకర్‌రెడ్డి రూ. 50 వేలు లంచం డిమాండ్ చేయగా బుధవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద నగదును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏఈపై కేసు నమోదు చేసి ,అరెస్టు చేశామని, అనంతరం కరీంనగర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు.

## ఐమాక్స్ లైట్లు కొరకు భూమి పూజ



**టీ మీడియా ,ఏప్రిల్ 15, ఆత్మకూరు :**వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ ఎలక్షన్లో బీసీ కాలనీ ఆరో వార్డులో ప్రచారంలో భాగంగా బీసీ కాలనీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తన సొంత నిధులతో ఐమాక్స్ లైట్ కొరకు భూమి పూజ చేశాడు.బీసీ కాలనీ అభివృద్ధి కొరకు ఆత్మకూర అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుల్లరి భరత, కే .ఆనంద్, జిల్లా నాయకులు ఆంజనేయులు ముదిరాజ్ జిల్లా కౌన్సిల్ నెంబరు జిందే శ్రీనివాసులు, ఎం సురేష్ అశోక్ భూపాల్ చెట్ల నరేందర్ ,శివశంకర్ పుల్లరి రమేష్ ,విష్ణువర్ధన్ రెడ్డి బాలకృష్ణ రాఘవేంద్ర రెడ్డి గుండాల మహేష్, మాల శ్యాము ,శ్రావణ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## చెరువులో పడి పశువుల కాపరి మృతి



**టి మీడియా,ఏప్రిల్ 15,వెల్గటూర్:** పశువుల మేత మేపే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధుడు మృతి చెందిన విషాద ఘటన వెల్గటూర్ మండలం లోని మొక్కట్రావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన అంకతి పెద్ద కోటయ్య తండ్రి లింగయ్య,కులం పెరక (65) మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో పశువులకు మేత మేపడానికి వెళ్లాడు.సాయంత్రం పశువులు తిరిగి వచ్చినప్పటికీ,కోటయ్య ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు.బుధవారం ఉదయం కప్పట్రావుపేట గ్రామ చెరువులో కోటయ్య మృతదేహం తేలుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి ఎస్సై పి. ఉదయ్ కుమార్,సిబ్బంది చేరుకొని మృతదేహాన్ని వెలికి తీయించి పంచనామా నిర్వహించారు. ప్రమాదానికి గల కారణాలు ఎస్సై ఉదయ్ కుమార్ తెలుపుతూ..పశువులు నీరు తాగడానికి చెరువులోకి వెళ్లగా,వాటిని బయటకు పంపే క్రమంలో కోటయ్య,చెరువు లోతు తెలియక నీటిలో దిగారని, ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఎస్సై వివరించారు.మృతుడి కుమారుడు అంకతి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు తెలుపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో మొక్కట్రావుపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

